# అభివృద్ధికి పట్టంకట్టండి..

**• ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్**

ముషీరాబాద్, నవంబర్ 13: ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ కోరారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన, సమగ్ర అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్ఎస్‌కి పట్టంకట్టాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ డివిజన్ వైఎస్ఆర్ పార్కు, ఈస్టు పార్సిగుట్ట, ఆదర్శకాలనీ ప్రాంతాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు మరోమారు అశకాశం ఇస్తే బస్తీలు అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేరుగా ఓటర్లను కలిసి ముఠా గోపాల్ మీ బస్తీల్లో రోడ్డు వేసింది, నిరంతరం కరెంటు, మంచినీరు సరఫరా చేస్తున్నది ఎవరో గమణించి ఓట్లు వేయాలని కోరారు. తాను ఎమ్మెల్యే గెలిచిన తరువాత ముషీరాబాద్ డివిజన్‌లో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా పరిష్కారం కాని ఆదర్శనగర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఘనత తనదేన్నారు. ప్రతి బస్తీలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతోపాటు అర్హులైన వారికి పెన్షన్‌లు అందిస్తున్నామని, పని చేసే ప్రభుత్వానికి ఓటు ద్వారా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో చాలా బస్తీల్లో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, అభివృద్ధిని కొనసాగించడానికి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రంతో ఎన్నడూ లేనివిధంగా వెయ్యి కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చిన అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. చాలా బస్తీలకు ఎదురవుతున్న వరద నీటి సమస్యలను పరిష్కరించింది తామేనన్నారు. నియోజకవర్గానికి ఎన్నికలప్పుడు వచ్చేపోయే నేతలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, పని చేసేటోళ్లకు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, టి. సోమసుందర్, కాడబోయిన నర్సింగ్ ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, రవియాదవ్, శ్రీధర్‌గౌడ్, రజినీ, సుకన్య, ప్రేమలతారెడ్డి, సాంబశివరావు, ముచ్చకుర్తి ప్రకభాకర్, శ్రీకాంత్ గౌడ్, రాజ్‌కుమార్, బల్ల ప్రశాంత్, జి.రాజు, లక్ష్మణ్ గౌడ్, బిక్షపతి యాదవ్, బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ పార్కు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

## బీఆర్ఎస్‌లో చేరికలు..



జయసింహ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు, మహిళలు

చిక్కడపల్లి, నవంబర్ 13 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి అచ్చయ్య నగర్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఠా జయసింహ సమక్షంలో యువకులు, మహిళలు 100 మందికి పైగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోజస్, దామోదర్‌రెడ్డి, తెలంగాణ హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, టెంపుల్ జనార్దన్, నితిన్, ఆర్.వివేక్, నాగభూషణం, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో 2 నామినేషన్లు తిరస్కరణ

కవాడిగూడ, నవంబర్ 13: అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ముషీరాబాద్ నియోజక వర్గంలో మొత్తం 35 మంది వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఇందులో రెండు నామినేషన్లు రిజెక్ట్ అయినట్లు ముషీరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. లక్ష్మీనారాయణ సోమవారం తెలిపారు. ప్రపోజల్స్‌కు సంబంధించిన అడ్రస్‌లు నియోజక వర్గంలో లేనందున స్వతంత్ర అభ్యర్థి తగరం అనిల్ కుమార్‌తో పాటు బీజేపీ నుంచి నామినేషన్ దాఖలు చేసిన స్నేహారెడ్డి నాయినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన వెల్లడించారు.

## ప్రతి ఒక్కరూ సేవాగుణాన్నిఅలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రమేశ్‌గుప్తా

చిక్కడపల్లి, నవంబర్13 : చిక్కడపల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అన్న ప్రదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, ఎం. శంకరయ్య, వీ. బాలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, సీహెచ్. శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ బాలకుమార్, ప్రాజెక్‌ట చైర్మన్ టి. రవీందర్‌గుప్తా, పల్లెర్ల రమేశ్, సురేందర్‌గుప్తా, బాలచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముఠా గోపాల్‌కు గంగపుత్రుల మద్దతు..



ముషీరాబాద్ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌కే గంగపుత్రుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షుడు కేఎం సాయికిరణ్ అన్నారు. ఈ మేరకు సోమవారం భోలక్‌పూర్‌లో డివిజన్‌లోని భోలక్‌పూర్ హౌస్‌లో ముఠా గోపాల్ గెలుపు కోరుతూ గంగపుత్రుల ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ముఠా గోపాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఆయన చెప్పారు.

– కవాడిగూడ, నవంబర్ 13

# ఓట్ల కోసమే కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్13 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకున్నారని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. సోమవారం గాంధీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అభ్యర్థి ముఠా గోపాల్, ఎన్నికల ఇన్‌చార్జులు ఎంఎస్ ప్రభాకర్,ఎక్కాల కన్న యాదవ్, మైనారిటీ విభాగం ఇన్‌చార్జి షరీఫ్‌యుద్దీన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అమలు చేస్తూ వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకుందని తెలిపారు. అదే విధంగా తాను ముషీరాబాద్‌లో ఉన్న మైనారిటీ ప్రజలు కోసం సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. మైనారిటీలు అధికంగా ఉండే భోలర్‌పూర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కలుషిత నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించానని తెలిపారు. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గడిచిన 9 సంవత్సరాల్లో ఎలాంటి గోడవలు లేకుండా ప్రశాతంగా ఉన్నామని తెలిపారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మైనారిటీలను ఏమాత్రం పట్టించు కోలేదని కేవలం ఓట్ల కోసం మైనారిటీ డిక్లరేషన్ తీసుకొచ్చారని మండిపడ్డారు. నియోజకవర్గం మైనార్టీ విభాగం ఇన్‌చార్జి షరీఫ్‌యుద్దీన్ మాట్లాడుతూ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్ మాత్రంగా చూసిన కాంగ్రెస్ పార్టీ మరో సారి మోసం చేయడానికి మైనారిటీ డిక్లరేషన్ తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. ముషీరాబాద్‌లోని మైనారిటీలు ముఠా గోపాల్‌కే మద్దతు ఇస్తున్నారని, ఆయన భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మైనారిటీ నాయకులు సాబిల్ అహ్మద్, మహమ్మద్ అలీ, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ముఠా గోపాల్‌కు మద్దతుగా ప్రచారం

ముషీరాబాద్, నవంబర్ 13 : ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైనారిటీ విభాగం సీనియర్ నేత మహ్మద్ ఖదీర్ ఆధ్వర్యంలో నాయకులు విద్యానగర్ మసీదు, అడిక్‌మెట్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.



ముషీరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



ముఠా గోపాల్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మైనారిటీ నేత మహ్మద్ ఖదీర్